గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 17-12-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-12-17 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-12-18 | 2021-12-19 | 2021-12-20 | 2021-12-21 | 2021-12-22 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.4 | 27.2 | 27.0 | 27.0 | 26.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.0 | 17.8 | 17.5 | 17.2 | 16.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 90 | 88 | 87 | 87 | 85 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 55 | 55 | 51 | 51 | 50 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 5.0 | 5.0 | 5.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 20 | 20 | 20 | 20 | 20 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 2 | 2 | 1 | 1 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలోఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 27-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 17-18 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నేలలో అధిక తేమ ఉండి డిసెంబరు మొదటి పక్షంలో వేరుశనగ విత్తని రైతులు డిసెంబరు రెండో పక్షంలో కూడా విత్తుకొనవచ్చును.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని కిలో విత్తనాలకు 3 గ్రా. కార్బండిజెం చొప్పున కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి. • నాట్లు వేసేటప్పుడు ప్రతి 2 మీ. కు 30 సెం.మీ. చొ.న దారులు వదలి నాటుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో మరుకా మచ్చల పురుగు ఆశించి గూళ్ళు ఏర్పరచి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1 గ్రా. (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| ఫింగర్ మిల్లెట్ | ప్రస్తుత వాతావరణం రాగిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము మరియు పెసరలో బూడిద తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోఫినేట్ మిథైల్ 1 గ్రా. (లేక) కెరాథేన్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | వరుసగా కురిసిన వర్షాలకు మామిడి తోటలలో పూత రావడం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున తోటలు బాగా ఆరిన తర్వాత మల్టీ-కె 10 గ్రా./లీ. నీటికి చొ.న 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |